# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, తెలంగాణ

18 జులై 2025




## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జూలై 17( నినాదం) :** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయికుమార్ 49వ జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 135 డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ టిఎన్ సంజీవ్ కుమార్, కాంగ్రెస్ ఒబిసి రాష్ట్రనాయకులచిత్రాల సంతోష్ సాగర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ఎన్ రమేష్, బాలకృష్ణారెడ్డి, రేషన్ షాప్ కుమార్ , నందకుమార్, లక్ష్మణ్ గారు,మల్లేష్ యాదవ్, పెంటన్న, ముత్తు కృష్ణ, ప్లంబర్ రాజు, రాధాకృష్ణ ,రవి గౌడ్ మధు, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల స్మశానవాటికను కాపాడండి

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన కీసర ముదిరాజ్ సంఘం



**కీసర, జూలై 17, (నినాదం) :** కీసర మండలం, సర్వేనంబర్, 09లో ముదిరాజుల స్మశాన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరిన ముదిరాజ్ సంఘం ఎమ్మార్వోకి వినతిపత్రం అందించారు. కీసర ముదిరాజ్ సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కీసర సర్వే సంబరు 9 లో మాపూర్వీకుల కాలం 00-10 గుంటుల స్మశాన భూమి ఉంటది. కొన్ని వందల సంవత్సారాల నుండి మా కులం సంబంధించిన సమాదులు ఇప్పటి వరకు మా తాత, మూత్తతలు వందల సంఖ్యలో ఉన్నవి. కానీ ఈ మధ్య పక్కన ఉన్న భూ యజమాని అయిన కందాడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి, కందాడి గోపాల్ రెడ్డి తండ్రి రాంరెడ్డి అనే వ్యక్తులు నర్సరీకి తన భూమి లీజుకు ఇచ్చే క్రమంలో మాయొక్క అతి పురాతనమైన సమాదులు తవ్వి ధ్వంసం చేశారు. మా యొక్క స్మశాన వాటిక భూమి కొంత కబ్జా చేశారు. మా సంఘసభ్యులు అయినా నాయకపు శ్రీనివాస్ తండ్రి 52 సంవత్సరాలు అయ్యింది, ప్రతి సంవత్సరం సమాది వద్దకు కుటుంబ సభ్యులు వెల్లేవారు. ఇప్పుడు వెళ్లేసరికి అక్కడ ఉన్న సమాదిని అనవాళ్లు లేకుండ తొలగించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే సమాధుల వద్దకు వెల్లి పరిశీలించగా పక్కన ఉన్న ఆ భూమి యజమానులను అడిగే ప్రయత్నం చేయగా మా సంఘ సభ్యులు అందరి పై వాళ్ళ మనుషులు తిట్టుతూ, కొట్టడానికి రావడం, మీకు ఇక్కడ ఏముంది అని గేటు పెట్టి తాళు వేసుకున్నారు. లోపల ఉన్న సమాదులను చూడటానికి ఎవ్వరిని రానివ్వటంలేదు. మా అందరి తరుపున మేము కోరేది ఏమనగా మాకు ఉన్న 00-10 గుంటల స్మశాన వాటిక భూమి సరిహద్దులు వేసి ఇవ్వాలని కోరుతున్నాము. సమాదులను ధ్వసం చేసిన వారి పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని మరొక్కసారి కోరుతున్నామని తెలిపారు.

## పోచమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బిజెపి నాయకులు పరమేశ్వర్

### ఎర్రోని కోటాలలో ఘనంగా బోనాల పండుగ



**చేవెళ్ల, జులై 17(నినాదం):** మహిమ కలిగిన పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బిజెపి నాయకులు ఎర్ర పరమేశ్వర్ పెకొన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోనిఎర్రోనికోటాల గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. పోచమ్మ తల్లి మహిమలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉచ్చత్తర్ శిక్షా ప్రోత్సాహన్ యోజన ద్వారా స్కాలర్ షిప్‌లు

### డిగ్రీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి

**కొడంగల్, జులై 17 (నినాదం):** ప్రధానమంత్రి ఉచ్ఛత్తర్ శిక్షా ప్రోత్సాహన్ యోజన ద్వారా విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ పొందే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడే ఈ స్కాలర్ షిప్ పొందాలంటే ఇంటర్ మీడియట్ లో80% మార్కులతో తత్సమాన పరీక్షను రెగులర్ గా ఉత్తీర్ణులైన వారు అర్హులు అని ఆయన పేర్కొన్నారు. ఈ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసే విద్యార్థులు వేరే యే ఇతర స్కాలర్ షిప్ పొందుతూ ఉండకూడదనీ, కుటుంబ వార్షిక ఆదాయం నాలుగున్నర లక్షల లోపు ఉండాలని తెలిపారు. స్కాలర్ షిప్ కి ఎంపిక అయిన విద్యార్థులకు డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం రూ. 12000 వేల చొప్పున మరియు 4, 5వ సవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సంవత్సరానికి రూ. 20,000/-మంజూరు చేస్తారని వివరించారు. ఎంపికయిన విద్యార్థులు ప్రతీ సంవత్సరం 50% కంటే అధికంగా మార్కులు సాధించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ టి. రాంబాబును 85230 25938 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించ వచ్చునని తెలిపారు.

## ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**మహాదేవపూర్ జులై 17, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గురువారం ఎస్సై పవన్ కుమార్ పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొమ్మపూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనికీలు నిర్వహిస్తుండగా మండలంలోని కుదురుపల్లి గోదావరి నుండి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను ఆపి ఇసుక పర్మిషన్లను తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండటంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గ్రామీణ ప్రాంత యువతకు నైపుణ్యాలు అందించేందుకే..

# స్వయం ఉపాధి కేంద్రాలు

### నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి






**వనపర్తి ప్రతినిధి, జూలై 17 (నినాదం):** గ్రామీణ ప్రాంత ప్రజలకు యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాలు అందించేందుకు రూరల్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగమని, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ సంస్థల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం వచ్చేవారికి వేగంగా శిక్షణ కల్పించి ఉపాధి మార్గం చూపించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యువతకు నైపుణ్యవంతమైన శిక్షణలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి వారికి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. వనపర్తిలోని మొట్టమొదటి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నెలకొలుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సహకారంతోనే ఇంత వేగంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఎల్డి ఎం శివకుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, శిక్షణ సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

### ఇంటి నెంబర్ల కోసం ఆధార్‌కార్డులు అలాట్మెంట్ పేపర్లు సేకరించిన సిబ్బంది

### జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత



**జవహర్‌నగర్, జూలై 17 (నినాదం):** పేదల కోసం ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ లను సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత సూచించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలను కమిషనర్ వసంత సందర్శించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ పొందిన 620 మంది లబ్ధిదారులు ఇంటి నెంబర్లను తీసుకోవాలన్నారు. అందరికీ ప్రాపర్టీ టాక్స్ చెల్లించేందుకుగాను ఆధార్ కార్డుతో పాటు అలాట్మెంట్ లెటర్లను సమర్పించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్వహణ గాను సొసైటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వారికి నిధులు సమకూర్చేందుకుగాను అందులోని కమర్షియల్ షెటర్లను వేలంపాట ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమర్షియల్ షట్టర్లతో వచ్చే ఆదాయం తో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మెయింటెనెన్స్ ఖర్చులు పెట్టుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా 11 బ్లాకులకు గాను బ్లాకు ఒక వార్డ్ కు అధికారని కేటాయించి లబ్ధిదారులందరి నుంచి ఆధార్ కార్డులు అలాట్మెంట్ లెటర్లు సేకరించారు. రెండు రోజుల్లో అందరికీ ఇంటి నెంబర్లు కేటాయించి ప్రాపర్టీ టాక్స్ తీసుకోవడం జరుగుతుందని ప్రాపర్టీ టాక్స్ లు చెల్లించాక రెండు రోజుల్లో అందరికీ ఇంటి నెంబర్లు కేటాయిస్తామన్నారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తో కలిసి పాపయ్య కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.


## కల్తీ పేరిట కల్లును నిషేదించే కుట్ర

### మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్



**వరంగల్, జులై17 (నినాదం) :** లిక్కర్ లాబీలో పడి పాలకులు కల్తీ పేరిట కల్లును నిషేదించే కుట్రలు చేస్తున్నారని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. హైదరాబాద్ నాగోల్ లోని మోకుదెబ్బ రాష్ట్ర కార్యాలయంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ అధ్యతన జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్ట్ న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్ లు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా మోకుదెబ్బ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఇటీవల కల్తీ కల్లు తాగి మరణించిన నిరుపేద ప్రజలకు మా మోకుదెబ్బ, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు. ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం బాధాకరం అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులు ఐన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎక్కడో ఒక్కదగ్గర జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా కల్లు దుకాణాలపై కల్తీ పేరిట దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతూ గీత కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గౌడ కులస్తులను రాజకీయంగా అణిచివేయాలంటే ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే కుట్రలో భాగమే కల్లును కల్తీ పేరిట లేకుండా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కల్తీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా దాడులు వెంటనే అరికట్టి కల్లును మత్తు పానియాల జాబితానుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్తీ పేరిట దాడులు ఆపకుంటే రాష్ట్ర వ్యాప్తంగా గౌడులంతా ఏకమై ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాజేందర్ గౌడ్ లతో పాటు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ సస్పెండ్





### మేళ్లచెరువు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి



**హుజూర్‌నగర్, మేళ్లచెరువు జూలై 17(నినాదం):** ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మేళ్లచెరువు గురుకులంలో విద్యార్థులు నీళ్లు లేవని అధికారుల దృష్టికి తీసుకురాగా గురువారం ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ సీతాలక్ష్మి పరిశీలనకు వచ్చారు ముందుగా పిల్లలతో గురుకులంలో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ఉన్న సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు గురుకుల భవనాన్ని పరిశీలించారు గురుకులం ప్రైవేట్ భవనంలో ఉన్నందున పార్టీ యజమాని అహ్మదును పిలిచి సెక్రెటరీ మాట్లాడారు అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు విధులలో నిర్లక్ష్యం వహించినందున గురుకుల నిర్వహణ విద్యార్థుల నుండి వచ్చిన వివిధ ఆరోపణలపై గురుకుల ప్రిన్సిపల్ వి మురళిని సెక్రెటరీ సీతాలక్ష్మి సస్పెండ్ చేశారు వైస్ ప్రిన్సిపల్ డి మధుకర్ కు తాత్కాలిక ప్రిన్సిపల్ గా బాధ్యతలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలనుసారం మిషన్ భగీరథ అధికారులు గురుకులం పరిశీలించి త్రాగునీటి కల్పనకు కావలసిన పైపులైన్లను అంచనా వేయగా పరిశీలించిన సెక్రటరీ రెండు లక్షల రూపాయలు మిషన్ భగీరథ నేటి కొరకు మంజూరు చేశారు అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఆటోల సామాగ్రిని పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో నల్గొండ రీజియన్ సమన్వయకర్త బలరాం, వైస్ ప్రిన్సిపల్ మురళీధర్, విజిలెన్స్ ఆఫీసర్ నటరాజ్ , అకౌంట్ సెక్షన్ రవికుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ కాంతా రాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ వ్యాగిన్ అన్ లోడింగ్ కార్మికుల నిరసన



**కమలాపూర్ జులై 17 (నినాదం):** రైల్వే వ్యాగిన్ ల ద్వారా వచ్చే బొగ్గు, బియ్యం, మక్క జొన్న లు అన్ లోడింగ్ చేసే కార్మికులు తమకు సరైన కూలి ఇవ్వడం లేదని నిరసన తెలిపారు. గురువారం మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ వద్ద గల డంపింగ్ యార్డు వద్ద పనిచేసే కార్మికులను కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ సరియైన కూలి ఇవ్వకుండా, కూలీలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ పరకాల హుజురాబాద్ ప్రధాన రహదారిపై లారీలను అడ్డుకొని కార్మికులు ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత కాంట్రాక్టర్ ఒక వ్యాగిన్ అన్ లోడ్ చేస్తే 11 వేల రూపాయల కూలి ఇచ్చేవారని కాని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ 6వేల రూపాయలు మాత్రమే ఇస్తామంటున్నాడని ఆరోపించారు. అదేవిదంగా డంపింగ్ యార్డు వద్ద 287 మంది కార్మికులు పనిచేస్తున్నామని కాని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ 8మంది కార్మికులు సరిపోతారని మిగితా వారంతా అవసరం లేదని అంటున్నాడని తెలిపారు. నాకు అవసరం ఉన్నంత మంది కూలీలనే తీసుకుంటానని మీరు లారీలను అడ్డుకొని ఈవిదంగా చేస్తే భయపడేది లేదని నేను టెండర్ వేసి కాంట్రక్టు తెచ్చుకొన్నానని ఇక్కడ మీరు చెప్పినట్టు పనిచేయనని నేను చెప్పినట్లే పనిచేయాలని అంటూ మీరు మీ గ్రామస్తులు ఏమిచేయలేరని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ కార్మికులను బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. మాకు న్యాయం జరిగే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘము నాయకులు రాజు విజేందర్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఇకపై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

**నల్లగొండ ప్రతినిధి జులై 17 ( నినాదం):** సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక.గురువారం ఉదయాదిత్య భవన్ లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇకపై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నిషన్ యాప్ లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలని, వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని ,ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్ లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించలీ గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని అన్ని హాస్టళ్లను సందర్శించి పారిశుధ్యలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలీ ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కావద్దని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి ,రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి ,ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు సన్మానం



**మిర్యాలగూడ జూలై 17 (నినాదం):** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతి కార్యదర్శుల ఆద్వర్యంలో బదిలీ పై వెళుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే తిరుమలస్వామి కి ఘనంగా పూలమాల లేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి జి వెంకటేశ్వర్లు విచ్చేసి గురువారం మాట్లాడుతూ అధికారులు అనేది బాధ్యత రహితంగా పనిచేసే ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిడిఓ టి సంగీత ఏపీవో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శులు షేక్ ఖాసిం మోదుగు నాగేందర్ రెడ్డి కార్తిక్ కుమార్ సతీష్ రెడ్డి నరేష్ సంతోష్ శ్రవణ్ రెడ్డి హరి కృష్ణ నరేష్ రెడ్డి సురేష్ బషీర్ జాని శ్రీను వారీస్ వనకర్ సైదులు స్వామి అశోక్ ఇశ్రత్ నాగమణి రాధ కావ్య బబిత షకీర సునీత అన్నపూర్ణ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కార్యాలయం సిబ్బంది గణేష్ సురేష్ పాల్గొన్నారు

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం


నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 18 జులై 2025




## రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

**ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జులై17,(నినాదం):** జిల్లా రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో సెర్ప్, మెప్మా ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులతో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల లో చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.బ్యాంక్ లింకేజీ కింద 619 స్వయం సహాయక సంఘాలకు రూ. 38 కోట్ల 86 లక్షలు, 5 మండలాలకు 3698 స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు వడ్డీ రాయితీ కింద కోటి 79 లక్షలు, 5 మంది మహిళలకు లోన్ భీమా కింద 3 లక్షల 19 వేల విలువగల చెక్కుల మేడ్చల్ శాసన సభ్యులు సిహెచ్. మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి లతో కలిసి చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీలో ఆడబిడ్డకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు బస్సులిచ్చి కిరాయికి ఇచ్చే విధంగా అవకాశం కల్పించామని, 200 యూనిట్ కరెంట్ ఉచితంగా ఇస్తున్నాం. అలాగే జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ లు నడిపించే బాధ్యత అప్పగించామని, అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో వాటిని నిర్వహించే బాధ్యత ఇచ్చాం. గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రూ. 5 లక్షల వరకు అందిస్తున్నామని తెలిపారు, మహిళలను కోటీశ్వరులుగా చేయటకు దృడ సంక్పంతో రాష్ట్ర ప్రభుత్వము అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అలాగే స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు ఇచ్చి వారు వ్యాపార రంగంలో రాణించే విధంగా కృషి చేశామని ఆయన తెలిపారు. గతంలో మహిళలను లక్షాదికారులను చేయాలని లక్షం కాగా ప్రస్తుత ప్రభుత్వము కోటీశ్వరులను చేయాలని కృత నిశ్చయంతోపనిచేస్తుందని తెలిపారు. ఇందుకు అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేందుకు ప్రస్తుతం ఉన్న సభ్యులు, సంఘాంలో చేరితే వచ్చే లాభాలగురించి క్షుణ్ణంగా వివరించి నూతన సభ్యులకు సభ్వత్యం కల్పించాలని సూచించారు. మహిళలు నిర్ధిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని అందుకు తగిని విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని, లక్ష్యాలను సాధించేందుకు మరింత కష్టపడాలని ఆయన తెలిపారు. చిన్న వ్యాపారమే కదా అని అనుకోకుండా, నిరంతరం కృషి చేస్తే మున్ముందు ప్రగతి సాధించడం పెద్ద కష్టం కాబోదని, తద్వారా ఆర్థికంగా ఎదుగుటకు దోహదపడుతుంది ఆయన సూచించారు. ఈ సందర్భంగా చామకూర మాల్లారెడ్డి మాట్లాడుతూ ధైర్యే సహాసే లక్ష్మి,, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 36 వేల స్వయం సహాయక సంఘాలలో సభ్యులు ఉన్నారని, అర్హులైన మహిళలందరిని స్వయం సహాయక సంఘాల గ్రూపులలో చేర్పింటకు కృషి చేయాలన్నారు. మహిళల స్వాలంబన కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు రుణాలు అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తుందని సూచించారు. ప్రపంచ దేశాలలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి మట్లాడుతూ మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువును అమ్ముకొనుటకు ప్రభుత్వ అవకాశాలు కల్పిస్తుందని, తద్వారా వచ్చే లాభాలను వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాని చెప్పారు. ఇంట్లో బాధ్యతలు నిర్వహణలో మహిళలే రోల్ మోడల్‌గా ఎదుగుతున్నారని, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందిన సభ్యులకు వ్యాపారం చేసేందుకు కావల్సిన శిక్షణలు ఇస్తామని తెలిపారు. వారు ఎ రంగంలో కావాలంటే ఆ రంగంలోనే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ మహిళ ఆర్థిక అవృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ కమీటీలు బాధ్యతకూడా మహిళలకు అప్పగించామని అన్నారు. పాఠశాలలో యూనిఫామ్స్ కుట్టుటకు వారికే అప్పగిస్తే నిర్ధేశించిన సమయంలోపు బట్టలను కుట్టి అప్పగించడం అభినందనియమని ఆయన అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఐకెపి సంఘాల కు వడ్ల కొనుగోలులో ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందితే వారి కుటుంబంతో పాటు రాష్ట్రం , దేశం మొత్తం బాగుంటదని ఆయన వివరించారు. అత్యదికంగా మహిళలు పనిచేస్తున్న దేశాలు అభివృద్ధిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహిళా సంఘాల ద్వారా లబ్ధిపొందిన మహిళా సభ్యులు తమ తమ అనుభవాలను తెలియజేసారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథులు ఇందిరా మహిళా శక్తి పై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింగ్ యాదవ్, గ్రందాలయ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఇంచార్జీ డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ శాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజయల క్ష్మి, తహాశీల్దార్, యంపిడిఓ, అలియాబాద్ మున్సిపల్ కమీషనర్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సెర్ప్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చకుంటే కలెక్టరేట్ ని ముట్టడిస్తాం

### సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ




**గుండాల, జులై 17 (నినాదం):** మండలంలో యూరియా కొరత లేకుండా రైతులందరికీ సకాలంలో అందించాలని గురువారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రంగు రమేష్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ప్రాథమిక సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ముందు రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ వేల రూపాయలు పెట్టి పంటలు వేస్తే, ఆ పంటలకు కావాల్సిన యూరియా కొరత తీవ్రంగా ఉందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. రైతులు రోజుల తరబడి పీఏసీఎస్ ముందు క్యూలో నిలబడాల్సి వస్తుందని, అయినా కూడా యూరియా దొరకడం లేదని వాపోయారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ రైతులకు యూరియా అందించటంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చకుంటే త్వరలో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి, ఈసం కృష్ణన్న, మానాల ఉపేందర్, వాగబోయిన సుందర్ రావు, ఈసం మల్లయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయండి

### బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు బోయిని సదన్ మహరాజ్



**హుస్నాబాద్ జూలై 17 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం లో ఈ నెల 20న జరిగే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని సదన్ మహారాజ్ పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు బోయిని సదన్ మహరాజ్ గురువారం హుస్నాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు హుస్నాబాద్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను రాబట్టుకోవడానికి మరియు బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికార సాధన కోసం జరుగుతున్న బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార ధర్మ యుద్ధ సభకి డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్య అతిథి గాహాజరు అవుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీ లు మరియు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయగలరని అన్నా. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు బోయిని సదన్ మహరాజ్, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు చెంచల ఎల్లన్న, సతీష్, కట్ల అంజిబాబు, జేరిపోతుల వెంకటేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలి

### వంగర వైద్యురాలు డాక్టర్ రుబీనా



**భీమదేవరపల్లి జూలై 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, ఆషాఢం సందర్భంగా గోరింటాకు వేయడం ద్వారా మహిళలకు ఆరోగ్యపరమైన సూచనలు అందించారు. ప్రెగ్నెన్సీ సమయంలో మార్కెట్‌లో దొరికే కెమికల్ మెహంది, హెయిర్ డై వాడటం వల్ల చర్మ సమస్యలు, అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు. అందుకే సహజమైన హెర్బల్ గోరింటాకు వాడాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలను చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీనా, సూపర్‌వైజర్ వాణి, ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వాటిని పరిష్కరించడంలో విఫలమైందని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించనున్నట్లు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం తెలిపారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో వామపక్ష విద్యార్థి సంఘాలైన ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యు, ఎఐపీఎస్ యు, ఎఐఎఫ్ డీఎస్, ఎఐఎస్ బీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని,ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఇఓ పోస్టులు భర్తీ చేయాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాలలో ఆశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని,ఎన్ ఇ పి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడతామని, జూలై 23న విద్యాసంస్థల బంద్‌ను అన్ని జిల్లాల్లో విజయవంతం చేయాలని విద్యార్థులను, యువతను, ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి జన్నరపు రాజేశ్వర్, ఎఐపీఎస్ యు జిల్లా కార్యదర్శి బొడ. అనిల్, పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఎఐఎఫ్ డీఎస్%ూ% జాతీయ కన్వీనర్ మేత్రి రాజ శేఖర్, ఎఐఎస్ బి జిల్లా అధ్యక్షులు నాగరాజు నాయకులు ప్రిన్స్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి : డా.నరేష్



**హుజూర్ నగర్ ,గరిడేపల్లి,జులై 17,(నినాదం) :** రేబిస్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి.నరేష్ అన్నారు. గురువారం సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా గ్రామంలో రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కలు,పిల్లులు,గబ్బిలాలు వంటి జంతువుల ద్వారా ఈ వ్యాధి సోకుతుంది.ఇది మెదడు మరియు వెన్నుపామును ప్రభావితం చేసే ప్రాణాంతక వ్యాధి అని, వ్యాధి సోకిన జంతువు కరవడం లేదా గీరడం ద్వారా ఈ వ్యాధి మనుషులకు సోకుతుందన్నారు.వ్యాధి సోకిన తర్వాత చికిత్స లేనప్పటికీ,టీకా ద్వారా నివారించవచ్చు కాబట్టి,కుక్క కాటు లేదా ఇతర జంతువుల ద్వారా గాయాలైనప్పుడు, గాయం పై ఎటువంటి పసుపు పౌడర్ వేయకూడదని,కట్లు కట్టకూడదని వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు.వ్యాక్సిన్ తీసుకోకపోతే వ్యాధి ముదిరి చనిపోవడం జరుగుతుందన్నా రు.కుక్క కాటుకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కుక్క కరచిన పశువుల పాలను బాగా మరిగించి తాగినట్లయితే ఎటువంటి ప్రమాదం ఉండదన్నారు.పెంపుడు జంతువుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి,వాటి లాలాజలం కూడా శరీరంపై పడకుండా చూసుకోవాల న్నారు.ఇటీవల కాలంలో గ్రామంలో పిచ్చికుక్క నలుగురు మనుషులను, పశువులను కరవగా వారికి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.అంజయ్య,ఎంఎల్ హెచ్ పి.అశోక్,వెటర్నరీ అసిస్టెంట్ ఉపేందర్,ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో వ్యక్తి మృతి



**మల్హర్ జూలై 17 (నినాదం):** యశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం మల్లారం లో సాయంత్రం వేళలో పొలం కాడికి మోటారు తేవడానికి వెల్లిన కల్వల మొగిలి వాళ్ళ తనయుడు కల్వల నాగరాజు సాయంత్రం వేలలో మెరుపులతో కూడిన వర్షం పడటంతో నాగరాజ్ అనే వ్యక్తిపై పిడుగు వేసింది నాగరాజు అక్కడికక్కడే మరణించాడు నాగరాజు వయసు 20 సంవత్సరాలు డిప్లమా కంప్లీట్ చేశాడు తన తండ్రి తన కొడుకు తన కండ్ల ముందే చనిపోవడం చూసి తన కుటుంబం దుఃఖ శ్లోకంలో మునిగిపోయారు మరణించిన నాగరాజును గ్రామ ప్రజలు చూసి కన్నీరు మున్నీరయ్యారు.

## జవాబుదారీతనంతో అందరం కలిసి పని చేద్దాం

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలు అమలు**

**సీఎం రేవంత్ రెడ్డి 18 గంటలు పనిచేస్తున్నారు**

**పశు సంవర్ధక, క్రీడలు, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**




**వనపర్తి ప్రతినిధి, జూలై 17 (నినాదం) :** జవాబుదారీతనంతో మనమంతా కలిసి పని చేద్దామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పశుసంవర్ధక, క్రీడలు, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో దిశా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దిశా చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం 18 గంటలు పనిచేస్తున్నారని ఆయన వివరించారు. తెలంగాణ తెచ్చామని చెప్పిన, చెపుతున్న దుర్మార్గులు అభివృద్ధి పనులు చేయకుండా తెలంగాణను వెనుకకు నెట్టారని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో తామంతా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని, బాధ్యతాయుతంగా జవాబుదారీతనంతో పనిచేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు కృషి చేద్దామన్నారు. గత పాలకులు పేదలకు చౌక ధర దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చారని, నేడు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 82 కోట్లు చేప పిల్లల ఉత్పత్తి జరగాల్సి ఉండగా 20 కోట్లు మాత్రమే జరుగుతుందని, ఎందుకు గత ప్రభుత్వాలు చేప పిల్లల ఉత్పత్తిని పెంచలేదని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సరళ సాగర్, కోయిల్ సాగర్, జూరాల, సంగం బండ తదితర ప్రదేశాల్లో చేపల ఉత్పత్తి కేంద్రాలు ఎందుకు పెట్టలేదని ఆయన వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, చేపలు పట్టిన తర్వాత వాటిని నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజీలు, ఐస్ ఫ్యాక్టరీలు పెట్టబోతున్నామని, వీటి కోసం రూ.122 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 82 కోట్లు చేప పిల్లలను ఈసారి చెరువుల్లో వదలడం జరుగుతుందని చెప్పారు. రూ.750 కోట్ల బడ్జెట్ క్రీడల కోసం కేటాయించడం జరిగిందని, ప్రతి నియోజకవర్గంలో యూత్ సర్వీస్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ బ్యాంకర్లు ప్రజలకు వివిధ రకాల రుణాలు ఇచ్చి ఆదుకోవాలని, దీంతోపాటు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. ఆయా శాఖల్లో జరిగే నిధుల మంజూరు, ఖర్చు చేసిన నిధులు, జరుగుతున్న పనులు, పెండింగ్ పనులపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని, నిర్లక్ష్యం ప్రదర్శించడం వల్ల కొత్తగా నిధులు విడుదల చేయడం కానీ పెండింగ్ నిధులు ఖర్చు చేయడంలో ఇబ్బందులు ఏర్పడతాయని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి కావలసిన వెటర్నరీ ఆసుపత్రులు, క్రీడా భవనాలు, చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు మంజూరు చేయాలని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, ఆయా శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు ధనలక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, శంకర్ నాయక్, నాయకులు సత్యశీలారెడ్డి, పర్వతాలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

### బస్టాండ్ ఆవరణలో పెట్రోల్ బంకుకు

## పర్మిషన్ ఎలా ఇచ్చారు..?

**సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ కోరిన బస్టాండ్ సాధన కమిటీ**



**దమ్మపేట, జూలై 17(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ పరిరక్షణకై చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారానికి 18 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్ సాధన కమిటీ సభ్యులు స్థానిక ఎమ్మార్వో కు బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకుకు పర్మిషన్ ఎలా ఇచ్చారు..? సభ తీర్మానం చేశారా..? గ్రామ సభ తీర్మానం చేస్తే ఎవరు ఆమోదం తెలిపారు అలాగే గ్రామంలో ఎంత మంది ప్రజల సంతకాలు చేశారు..? ఎంతకు లీజుకు ఇచ్చారు అంటూ పలు ప్రశ్నల పై సమాచారం హక్కు చట్టం ద్వారా వివరణ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ ప్రాధాన్యతను గుర్తించి మండల వ్యాప్తంగా ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారాని తెలిపారు. దాదాపు 18 రోజులుగా బస్టాండ్ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని ఎట్టి పరిస్థితుల్లో బస్టాండ్ లోని పెట్రోల్ బంకు నిర్మాణం జరిగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బస్టాండ్ సాధించుకోవడం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయమని స్పష్టం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రజల మద్దతు తమకు పోరాట స్ఫూర్తిని నిలుపుతుందని పేర్కొన్నారు. దాదాపు 18 రోజులుగా బస్టాండ్ కోసం పోరాటం చేస్తుంటే అధికారులు అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు తంబళ్ల రవి, రోక్కాల అనిల్, ఆదివాసీ నాయకులు బండారు సూర్యనారాయణ, ఎస్కే వలి, వాసం పోలయ్య పాల్గొన్నారు.

## జాలిని కత్తిరించి మేకలను ఎత్తుకెళ్లిన దుండగులు



**భీమాదేవరపల్లి జూలై 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్ తండా గ్లో మంగళవారం రాత్రి మేకల చోరీ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు 8మేకలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు భూక్య లక్ష్మణ్ తెలిపాడు. బాధితుడు లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం రోజు లాగానే దొడ్డిలో మేకలను తోలి జాలితో ఏర్పాటుచేసిన గేటును వేసి పడుకోగా సుమారు రాత్రి ఒకటిన్నర, రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు జాలిని కత్తిరించి మేకలను ఎత్తుకుపోయినట్టు తెలిపారు.దొంగిలింపబడ్డ మేకల విలువ సుమారు లక్ష ఇరవై వేలు ఉంటుందని అన్నారు.చోరీ ఘటనపై బుధవారం పోలీసుల కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
18-7-2025

## ఉద్యమకారుల ఆత్మ గౌరవం,సంక్షేమం కోసం కృషి చేస్తాం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి...**



**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం, ఇల్లందకుంట మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి గురువారం నియామకపు ఉత్తర్వులు అందజేశారు.హుజురాబాద్ నియోజకవర్గం కార్యదర్శిగా ఆరే రమేష్ రెడ్డి, ఇల్లందకుంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్రా భూమిరెడ్డి, ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షుడిగా రేణిగుంట్ల పెద్ద లచ్చయ్య, కార్యదర్శిగా గురుకుంట్ల రాజీరును నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతమవుతుందని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు.ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దీనికోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు రావుల రాజబాబు, జమ్మికుంట మండల కార్యదర్శి పాకాల మల్లారెడ్డి, గుడికందుల రాజయ్య, తాడెం దిలీప్ , సంగే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

**-కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి**
**-కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి**
**-దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్**



**హైదరాబాద్,జూలై17(నినాదం):** బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయిఇ. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు- ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు-న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్లు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండిరతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023-24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024-25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కలీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శనం.

## ఘనంగా ఆషాఢమాసం తీర్థాలు



**వెల్గటూర్,జూలై17(నినాదం):** వెల్గటూర్ మండలం లోని కిషన్ రావు పేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ ఆవరణలో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ ఆవోపా కమిటీ ఆధ్వర్యంలో ఆషాడమాస పోచమ్మ తీర్థాలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా లలలితా సహస్ర పారాయణం, విష్ణు సహస్ర పారాయణం, పోచమ్మ తల్లీ, లక్ష్మి నరసింహ స్వామీ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలకు, జంటలకు ఆటల పోటీలు, తంబోలా ఆటలతో అలరించారు.కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శులు గుండా ప్రభాకర్, పల్లెర్ల శ్రీహరి, జిల్లా అధ్యక్షులు వొజ్జల రాజమౌళి, టౌన్ అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, జిల్లా ప్రధానకారదల్లి - కొంజర్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వొజ్జల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అక్కేనపల్లి రవీందర్, పట్టణ కోశాధికారి దొమ్మాటి శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు వొజ్జల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి భారీ షాక్



**జమ్మికుంట, జూలై 17 (నినాదం) :** హుజూరాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గా పనిచేస్తున్న మాడ గౌతంరెడ్డి తను బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి ఈటల రాజేందర్ తో పాటు తాను కూడా బిజెపి పార్టీలో చేరానని అప్పటినుండి ఇప్పటివరకు పార్టీలో కొనసాగుతూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ వచ్చానని ఆయన పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా పార్టీలో జరుగుతున్న అంతర్గత విభేదాలతో పార్టీలో ఉండలేకపోతున్నానని వర్గ రాజకీయాలతో బిజెపి పార్టీ లో సరైన గుర్తింపు రావడం లేదని అందుకే పార్టీని వీడుతున్నట్లు ఆయన ప్రకటించారు. త్వరలో తన రాజకీయ ప్రస్థానం గురించి తెలుపుతానని ప్రస్తుతానికి బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ లో బిజెపిలో వర్గాలు లేవని మాట్లాడిన తరువాత గౌతమ్ రెడ్డి రాజీనామా చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే బాటలో మరి కొంతమంది నేతలు ఉన్నట్లు సమాచారం.? స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీ సీనియర్ నాయకులు ఇలా రాజీనామాలు చేస్తూ పోతే పార్టీకి నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,జూలై17(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్‌లో లెక్క చూపని రూ.61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ.30,900, సదాశివపేటలో రూ.5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు- ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు- గుర్తించింది. ఏజెంట్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎసిబి రంగంలోకి దిగింది.

## ఉనికి చాటుకునేందుకు హరీష్ యత్నం

**-పసలేని వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు**
**-అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి**
**-టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ**



**హైదరాబాద్,జూలై17(నినాదం):** హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢల్లీ విరీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. విరీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌విరీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్లీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ విరీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ విరీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. విరీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, విరీ మామ కేసీఆర్ వచ్చి విరీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌విరీట్‌లు పెట్టి కోడిగుడ్డు విరీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## జమ్మికుంట బిజెపి పార్టీలో వర్గ పోరు లేదు



పార్టీనీ నమ్ముకుని ఉన్న వ్యక్తులకు పార్టీ నిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తులకు పార్టీ ఏదో ఒక రోజు గుర్తింపునిస్తుందనీ తెలిపారు. ఆనాడు నరేంద్ర మోడీ ఒక బీజేపీ పార్టీ కార్యకర్త అలాగే ఆయన కార్యకర్తగా ఉంటూ చాయ్ అమ్ముకునే వ్యక్తి కానీ ఈ రోజు ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాడు కాబట్టి ఈరోజు ప్రధానిగా అవకాశం ఇచ్చి పార్టీ ముందుకు నడిపిస్తుందని తెలిపారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకనాడు బిజెపి కార్యకర్తగా పనిచేసి ఆ తర్వాత పార్టీని కార్యకర్తగా ఉంటూ ముందుకు సాగిస్తూ కెడీసీసీ మెంబర్ గా ఉండి ఆ తర్వాత కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు ఒక కేంద్ర మంత్రిగా ఉన్నారు అంటే దీని అంతటికి కారణం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం కొత్త పాత అని తేడా ఏమీ లేదు పార్టీ జెండా కింద పార్టీ సిద్ధాంతాల కింద బిజెపి పార్టీకి అందరూ సమానులే అన్న విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త గుర్తుపెట్టుకుని పార్టీ సిద్ధాంతాల కింద కట్టుబడి పని చెయ్యండి పదవులు అవే వస్తాయి అని ఆయన అన్నారు.

## బీహార్‌లో ఆందోళన కలిగిస్తున్న హత్యలు

**పట్టపగలే ఆస్పత్రితో నేరస్థుడిని హతమార్చిన దుండగులు**




**పాట్నా,జూలై17(నినాదం):** అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో హత్యల పరంపర ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న బీజేపీ నేత, వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా ఇంటి దగ్గరే హత్యకు గురయ్యారు. కారులో ఇంటికి చేరిన ఆయన్ను అతి సవిరీపం నుంచి తుపాకీతో కాల్చడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నుంచి ఇంకా తేరుకోక ముందు తాజాగా గురువారం ఉదయం పట్టపగలు ఆస్పత్రిలో కరుడుగట్టిన ఒక నేరస్థుడ్ని ప్రత్యర్థి గ్యాంగ్ తుపాకులతో కాల్చి చంపింది. ఈ ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ విరీడియాలో వైరల్ అవుతున్నాయి. నితీష్ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత కరవైందని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. కరుడుగట్టిన నేరస్థుడు చందన్ మిశ్రా వైద్యం నిమిత్తం పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. పాట్నాలోని పరాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ప్రత్యర్థి వర్గానికి ఐదుగురు సభ్యులు కలిగిన ముఠా ఆస్పత్రిలోని చందన్ మిశ్రా ఉన్న గదిలోకి ప్రవేశించి తుపాకులతో విరుచుకుపడ్డారు. బుల్లెట్లు- దూసుకెళ్లడంతో చందన్ మిశ్రా అక్కడికక్కడే చనిపోయాడు. ఇక తుపాకీ శబ్దాలకు రోగులు, బంధువులు హడలెత్తిపోయారు. అనంతరం దుండుగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయింది. బక్సర్ జిల్లా నివాసి అయిన చందన్ మిశ్రా కరుడు గట్టిన నేరస్థుడు. అతడిపై డజన్ల కొద్దీ కేసులున్నాయి. భాగల్పూర్ జైల్లో ఉంటున్నాడు. వైద్య చికిత్స కోసం పెరోల్‌పై పాట్నా ఆస్పత్రికి వచ్చాడు. అయితే ప్రత్యర్థి వర్గం కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. బక్సర్ జిల్లా పోలీసుల సాయంతో నిందితులను గుర్తించినట్లు- పోలీసులు వెల్లడిరచారు. ఈ హత్యలో ఆస్పత్రి సిబ్బంది ప్రమేయం ఉందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు- సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ కార్తీకాయ్ శర్మ పేర్కొన్నారు. చందన్ మిశ్రా గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని చెప్పారు. నేరస్థులను పట్టుకుంటామని ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా హావిరీ ఇచ్చారు. ఇటువంటి సంఘటన దురదృష్టకరమని... దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. నేరస్థులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అన్నారు. అయితే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, హత్యలకు సిఎం సమాధానం చెప్పాలని విపక్ష తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు.

## కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




**కరీంనగర్, జులై 17(నినాదం)** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు జన్మదినాన్ని పురస్కరించుకొని మోడి గిఫ్ట్ పేరు తో అందించిన సైకిలను గురువారం రోజున 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగనీ శ్రీనివాస్ మాట్లాడుతూ, పదవ తరగతి నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ కష్టాలను తీర్చడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిలను అందించడం గొప్ప విషయం అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు వోడ్నాల కోటేష్, గాండ్ల శ్రీనివాస్, కైలాస నవీన్, గాండ్ల నరేష్ , కవ్వంపల్లి రవీందర్, గడప భాస్కర్, సురేందర్ రెడ్డి,మూల కిరణ్ కుమార్ , జనుకుటి సుధాకర్, గంగాధర్, కన్నం శేఖర్, వంశీ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల ముందు బిఆర్ఎస్ నాయకుల ఆందోళన



**చెన్నూరు జూలై 17 (నినాదం )** కోటపల్లి మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు
ఆశ్రమ పాఠశాలలోని గిరిజన బాలికలను వేధించి, అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అట్టెం అశోక్ ను వెంటనే విధుల నుంచి తొలగించక కేవలం బదిలీ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్
పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డా రాజా రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన పదవులను అనుభవిస్తూ నియోజకవర్గానికి చుట్టపు చూపుల వచ్చిపోతూ నియోజకవర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో జరుగుతున్న దళిత బిడ్డలకు అన్యాయం పై మాట్లాడానీ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో ఎలా తిరుగుతున్నారని
దళిత విద్యార్థులకు ఉపయోగపడని నియోజకవర్గ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇకనైనా వెంటనే స్పందించి బాలికలను వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అట్టెం అశోక్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## హెచ్‌సిఎ అక్రమాలపై ఇడి ఫోకస్

**ఐదుగురిపై కేసులు నమోదు**

**హైదరాబాద్,జూలై17(నినాదం):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఎకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు- ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఏలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు- చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయటపడ్డాయి. ఈడీ ఈ విషయాలను మరింత లోతుగా పరిశీలించి, నిధుల గురించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలను అందజేయాలని సీఐడీని కోరింది. 2019 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీఐడీ, ఈడీని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోరింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈడీ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ దర్యాప్తు ఫలితాలు ఐఈఆలో దీర్ఘకాలంగా జరుగుతున్న అవినీతిని బయటపెట్టే అవకాశం ఉంది.

## విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ,జులై 17( నినాదం):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వసతి గృహంలో కలెక్టర్ నిద్ర కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సంక్షేమ వసతి గృహంలో నిద్రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు కలెక్టర్ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, తద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. జిల్లాలోని గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు నెలలో ఒకరోజు విద్యార్థులతో కలిసి నిద్రించాలని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-కోటపల్లి ఎస్ ఐ రాజేందర్**

**చెన్నూర్ జూలై 17 (నినాదం)** మంచిర్యాల నుండి మహారాష్ట్రకు గురువారం సాయంత్రం బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న, 33 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్టు కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ తెలిపారు
వివరాల్లోకి వెళితే కోటపల్లి మండలంలోని రాంపూర్ గ్రామం సమీపంలోనీ జాతీయ రహదారి పైన కోటపల్లి పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా మహారాష్ట్రకు వెళుతున్న బొలెరో వాహనం ను తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉందని తెలిసింది వెంటనే డ్రైవర్ సంజయ్ ను అదుపులోకి తీసుకొని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని ఎస్ఐ రాజేందర్ తెలిపారు సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కోటపల్లి పోలీసులు రేషన్ బియ్యం విక్రయించి మహారాష్ట్రకు అక్రమంగా తరలించిన వారిపై కఠిన చర్యలు తప్పని ఎస్ఐ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్లల్లో పారదర్శకత పాటించాలి

**నల్లగొండ,జూలై17(నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాస్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సవిరీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.